# ఆ రాత్రి

శ్రీ కోటమూర్తి
వెంకటరమణమూర్తి
(సారస్వత సమితి)

ప్రకృతి ప్రశాంతమరీచుల్లో——ప్రాణికోటి పరవశత్వం వహించి; చైతన్యరాహిత్యమౌతూంటే!——జ్యోత్స్నావులు; ప్రేమహృదయాల్లోచేరి పరుగెడుతున్నాయి!——

సంపన్నహృదయాలు; సుముఖత లేని ప్రేమకు ప్రాకులాడుతూంటే—నిర్ధనమానసాలు; రేపే పర్వదినమని ఝుకుస్వప్నాలు కంటున్నాయి—

నిండువెన్నెల—వెండి మలామా చేస్తుంది. ప్రపంచకాన్నంతట్ని—రసహృదయాలికా మధుర ఘుట్టం అమృతఝురుల్ని అందజేస్తుంది—

అటువంటి మధురరాత్రి నన్నెందుకో వేధించి తీరనిశంతకి గురిచేస్తున్నాది—

బాధానివృత్తి ఆనందమరీచులు అన్వేషిస్తూ ఇంట్లోంచి బైటపడ్డాను—

నా కలతహృదయం, నన్ను ఊరిచివరి చెరువు దగ్గరికి ఈడ్చుకెళుతుంది—

కలతహృదయంలో భీభత్సం కలిగిస్తూ నిరాశా హృదయం ఏదో బాధానివృత్తికి అశ్రుతర్పణని చేస్తూన్న రోదని నా చెవు లాకర్షించాయి —

ఎవరా? అని విమర్శకిపోయిన నా చంచల హృదయానికి దొరక్కుండానే అంతరించింది ఆ రోద—

ఆతురతతో చెరువుగట్టుకొస్తే... —

అక్కడ చెట్టుకింద ప్రమిదలో ఓ జ్యోతి, ఆఖరుదశ అనుభవిస్తూ పెద్ద వెలుగు వెలిగి అంతరించింది—

గంగాగర్భంలో గలగలలాడుతూ మృత్యునినాదంకి లయ నెరపిస్తున్నాది—

ఆ వేశంలో గర్భశ్రవంతి వెతుకితే; ఫలితం. అనాధప్రేతం దొరికింది—వడ్డుచేర్చా. నా శ్రమ ఫలిస్తుందేమోనని —

నిష్ప్రయోజనమయింది... —

అనాధజీవికి నిండు చంద్రుడు. ఏవో ఆదేశాలు అందజేస్తున్నాడు—

అప్రయత్నంగా రెండు అశ్రుకణాలు నా నేత్రద్వయంనుండి ఆ నిర్జీవ హృదయంమీద జారిపోయాయి.

కర్తవ్యం నెరవేర్చలేని నా విఫల హృదయం నన్నక్కడ నిలబడనీయకుండా యిల్లుచేరేసి మంచం మీద జోకొట్టింది—

కన్నుమూశానేమో... —???

అప్రయత్నంగా ఆ అనాధజీవి అమరధ్రువతారలా మెరసిపోతూ—భరించలేనిఆవేదనని అణచిపెడుతూ కన్నీటిలో కనిపించింది—

"ఎవరునువ్వు. అన్నా—

"నాయనా; విశ్వమానవ ప్రపంచంలో ఎవ్వరికీ పనికిరాని అనాధజీవిని! ఇన్నాళ్లూ వినేవాడు ఎవరూలేక నాయాతనా పరంపరల్ని మానసికంగానే అనుభవించా—యిప్పుడు నాకోసం త్యాగంచెయ్య పూనుకున్న నీతో చెప్పి, కొంత హృదయభారం తగ్గించుకుందామని వచ్చా! అంది.

"చెప్పు తల్లీ చెప్పు, కర్తవ్య మూఢుడనై నీ అనాధచరిత్రవిని, దుఃఖోపశమనంచేసి నా హృదయభారం తగ్గించుకుంటా. అన్నా—

"విను! నాయనా అంటూ యిలా చెప్పడం మొదలెట్టింది——నా ఆనే యవ్వనం నాలో ప్రవేశించేసరికి సంఘసంస్కర్త అందరిహృదయాల్లోనూ నేను ఐహికసుఖాలు విసర్జించవల్సిన బాలవితంతువుని——నేను ఏ ఆనందం అనుభవించకూడదంటూ

అతి హీనంగా చూడబడుతూ జీవితమంతా బానిస త్వంలో బానిసత్వంకింద వినియోగించవల్సిన వింత యంత్రంలా తయారుచేసి (శాస్త్రసారం) అంటూ ఓ హృదయంలేని కఠ్కశచట్టాన్ని అమలులోపెట్టి, ఆచరణలో నామీద ప్రయోగించారు—

కర్తవ్యం అనుసరించలేని నా లేతహృదయం వక్రించి అనాలోచితంగా పరపంథాలిని పరుగ త్తింది—

హృదయం—వూహల్లోపడి వ్యభిచారానికి పురిగొల్పింది.

“ఆత్మ;...సంఘం!!! సంఘం??? అంటూంది.

“రాత;..ఎదురుతిరుగుగానంది—

## 2

నా విధివిలాసంవల్ల లోకం కోడయి కూసింది నా అనాథచరిత్ర. అందరి నోళ్లల్లోనూ నలిగి సంఘానికి సాక్షిగావుండి నన్ను బహిష్కరించింది—

వ్యభిచారచిహ్నంగా గర్భం ధరించాను—

నా...అనే ఆప్తులులేని నా జీవితకదనంలో-జ్వాలకు—ఆద్యం తోడైనట్లు గర్భధారాలసంసత్యం నిరూపించి దాన్ని ఈ హైన్యజీవితంమీద అసహ్యం జేసి ఆత్మహత్య చేసుకుందా మనుకున్నా—కాని జీవిత మమకారం నాకేదో ఆశచూపించి అప్పట్లో నన్ను విరమింపజేసింది—

నా మానసహృదయం నన్నక్కడ వుండనీకండా ఈవూరుజేరేసి యాచకవృత్తిని అకలిచిచ్చుకు దారి చూపింది—

నా దుర్భరజీవితంలో సంవత్సరం తిరిగొచ్చేసరికి నాకో పాపాయిపుట్టి, నాలుగునెలలు పెరిగి—తిండిలేని నా శుష్కశరీరంలో కడుపునిండిన పాలు దొరక్క వ్యాధితో మరణించాడు—

ఇంకేముంది నాయనా...నా జీవిత సర్వస్వాన్ని దేనికి అర్పించి, ఈ నీచపుబ్రతుకు బతుకుతున్నానో ఆ ఆశ నిరాశ అయినప్పుడు యీ విశ్వమంతా చీకటి అయింది—ఆ కటికి చీకటిలో, నా పాపాయిని బ్రతికించి, నాకో దారిచూపించే—త్యాగమూర్తి లెవరూ కనుపించలేదు—

ఆ నిబిడాంధకారంలో — సంఘరాక్షసి... ఆంక్షాకీలక జ్వాలలని నా అనాథహృదయంలో నెలకొల్పింది—ఆ జ్వాలాభాజనంకి నా మానవ శక్తులు కాలి భస్మమైపోయాయి—దారిలేని నా అభాజనహృదయం—ఆ పవిత్ర గంగాగర్భం శరణుజూరింది—ఆమె ఆదరించి అమరత్వం ఇచ్చింది—ఆమే నా జీవిత సంశయాలన్నీ తీర్చి దిద్దింది—

ఆమెకే నా అనాథచరిత్ర అంకితమిచ్చా. ఇప్పుడు నాకే విచారమూ లేదు—శాశ్వతమైన అమరత్వంతో నా పాపాయిని చేరుకుంటూ—

ఈ అభాగ్యురాలి అనాథచరిత్ర మర్చిపోకు నాయనా.. అంటూ అదృశ్యమైంది—

ఆరాత్రి నా హృదయంలో చిరస్థాయిగా విచారదూపంతో యిప్పటికీ వుండిపోయింది—

యీ నగ్నసత్యం లోకం చవిచూస్తే నా హృదయభారం తగ్గుతుందేమో...

## ప్రకటన

పొరబాటున డిసంబర్ ’45 కథాంజలిలో రచయిత పేరుతరువాత యం. ఏ. కి బదులు బి. ఏ. అని ప్రకటించబడింది. “నా కల” వ్రాసిన ఆ రచయిత శ్రీ సో. రామచంద్ర అగస్త్య యం. ఏ. ఆ పొరబాటును పత్రికాముఖంగా అందరికీ తెలియపరచకపోతే యేదో ముప్పు వాటిల్లుతుందనీ అనడంవల్ల యింత ఆలస్యంగా యీ ప్రకటనను చేయాల్సివచ్చింది.

—సంపాదకుడు.